ఎడతెరిపిలేని వర్షం.. రోడ్లన్నీ జలమయం

ఫతేనగర్‌లో లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్, డీసీ రమేశ్, ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ సత్యనారాయణ తదితరులు, రోడ్లపై నీటిని తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

కేపీహెచ్‌బీ కాలనీ/అల్లాపూర్, జూలై 20:రోజంతా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు చినుకులుగా.. తెప్పలుతెప్పలుగా వర్షం కురువగా, నగరంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయాన్నే పాఠశాలలు, కళాశాలలకు వెళ్లాల్సిన విద్యార్థులతోపాటు ఉద్యోగాల కోసం వెళ్లే వారంతా వర్షంలో తడుస్తూ వెళ్లారు. ఎడతెరిపి లేకుండా కురువడంతో రోడ్లపైకి కార్లు, ఆటోలు భారీగా చేరుకోవడంతో ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రోడ్లలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. కొన్నిచోట్ల మ్యాన్‌హోల్స్ తెరుచుకోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని జీహెచ్ఎంసీ అత్యావసర బృందాలు రంగంలోకి దిగి వెంట వెంటనే తొలగించాయి. మ్యాన్‌హోళ్లలో మట్టి, చెత్తాచెదారం చేరుకుంటే వాటిని తొలగించి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చేశారు. వర్షం నీటి ప్రవాహానికి అడ్డంకులను గుర్తించి తొలగించే పనులను చేపడుతున్నారు. కాగా, కురిసిన వర్షంతో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ పలు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. ముంపు సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యావసర బృందాలు సకాలంలో సేవలందించేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, డీసీ రమేశ్, ఈఈ సత్యనారాయణ, ఏఎంహెచ్‌వో సాల్మన్ రాజ్, జీహెచ్ఎంసీ సిబ్బంది ఉన్నారు.

అల్లాపూర్ డివిజన్‌లో ..

అల్లాపూర్ : అల్లాపూర్ డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయకుడు అన్నారు. శనివారం స్థానిక కార్పొరేటర్ సబీహాబేగంతో కలిసి అల్లాపూర్ డివిజన్ పరధిలోని లోతట్టు ప్రాంతాలైన సఫ్దార్‌నగర్, రాజీవ్ గాంధీనగర్‌లో పర్యటించారు. ముంపు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడంతో పాటు రోడ్లపై వరదనీరు నిల్వకుండా ఎప్పటిప్పుడు డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేప్పటాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్‌గౌసుద్దీన్, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

అల్లాపూర్: వరద ముంపు ప్రాంతాల్లో పరిస్థితి సమీక్షిస్తున్న అడిషనల్ కమిషనర్ శివకుమార్, కార్పొరేటర్ సబీహాబేగం, ఫతేనగర్‌లో రోడ్లపై వర్షం నీటిని తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

ఇటీవలె రోడ్డు ప్రమాదంలో గాయపడి చందానగర్‌లోని పీఆర్‌కే దవాఖానలో శస్త్ర చికిత్స పూర్తి చేసుకుని విశ్రాంతి తీసుకుంటున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ అల్లుడు రవికుమార్‌ను దవాఖానలో పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్. కేటీఆర్‌తోపాటుగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు.
– కొండాపూర్, జూలై 20

బీపీఈడీ, డీపీఈడీ పరీక్షా తేదీలు మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 20: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న డీఎస్సీ పరీక్ష జరుగనున్న నేపథ్యంలో ఆ రోజు నిర్వహించాల్సిన బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షలను వాయిదా వేసినట్లు చెప్పారు. ఈ పరీక్షలను తిరిగి వచ్చే నెల 19న నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

వివిధ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్‌లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్ (నర్స్ కోర్స్), ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్ తదితర కోర్సుల్లో సర్టిఫికెట్ కోర్సును అందించనున్నట్లు పేర్కొన్నారు. డయాలసిస్ అసిస్టెంట్ కోర్సుకు కనీస అర్హత ఇంటర్మీడియట్, మిగిలిన కోర్సులకు కనీస అర్హత పదవ తరగతి అని వివరించారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 31 వరకు అవకాశం ఉంద న్నారు. ఇతర వివరాలకు 830903 7134, 6305895867 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నేడు గురు పౌర్ణమి

అల్లాపూర్, జూలై 20:మోతీనగర్ పరిధిలోని పీఆర్‌నగర్ శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ఆదివారం గురుపౌర్ణమి నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి జీఏకే.కృష్ణ తెలిపారు. కాగడ హారతి, పంచామృతంతో అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, సామూహిక సాయి సత్యవ్రతం, మధ్యాహ్నం హారతి, అన్నదానం, సంధ్య హారతి పౌర్ణమి ముగుస్తాయని తెలిపారు.

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 20 : కూకట్‌పల్లి(కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో శనివారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు)కింది విధంగా ఉన్నా యి. టమాట 51, వంకాయ 23, బెండకాయ 28, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి 40, కాకరకాయ 35, బీరకాయ 23.

మహిళా సమాఖ్య లీడర్లకు జీతాలు ఇవ్వాలి

పొదుపు మహిళా సంఘాల సమాఖ్య లీడర్లకు జీతాలు ఇప్పించాలని కోరుతూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు నియోజకవర్గానికి చెందిన పొదుపు మహిళా సమాఖ్య లీడర్లు వినతిపత్రం అందించారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందాలని ఏర్పాటు చేసిన మహిళా సంఘాలు విజయవంతంగా ముందుకు సాగడంలో మహిళా సమాఖ్య లీడర్లు గత 20 ఏండ్లుగా స్వచ్ఛందంగా సేవలందిస్తున్నామని తెలిపారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాయం చేయాలని కోరారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 20*

క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం

కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

జిల్లాస్థాయి క్యారమ్స్ పోటీల ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 20 :క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ నిత్యజీవితంతో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం కేపీహెచ్‌బీ కాలనీ–3వ ఫేజ్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా క్యారమ్స్ అసోసియేషన్, కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్యారమ్స్ పోటీలను కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుంచే చిన్నారులకు ఆటలపై మక్కువ కల్పించాలని, క్రీడల్లో పాల్గొన్న చిన్నారులకు శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో క్యారమ్స్ జిల్లాస్థాయి పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో డబుల్స్ విభాగంలో 64 జట్లు, సింగిల్స్‌లో 32 మంది క్రీడాకారులు పోటీలో ఉన్నారు. ఆదివారం ఫైనల్ పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో క్యారమ్స్ అసోసియేషన్ సభ్యులు పవన్‌కుమార్, సదాశివరెడ్డి, గంగిరెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నేతలు కె.శివశంకర్‌రెడ్డి, టి.సుబ్బారావు, బి.వెంకటయ్య, జేఎస్ఆర్‌సీ మూర్తి తదితరులు ఉన్నారు.

సమస్య పరిష్కారానికి కృషి

హిందూ ప్రాజెక్ట్ ఎల్ఐజీ గృహాలు పరిశీలించిన హౌసింగ్ బోర్డు కార్యదర్శి

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 20: కేపీహెచ్‌బీ కాలనీలో హిందూ ప్రాజెక్ట్ ఎల్ఐజీ గృహాలను రాష్ట్ర హౌసింగ్ బోర్డు కార్యదర్శి బి.రాజేశం అధికారులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర హౌసింగ్ బోర్డు వీసీగా బాధ్యతలు చేపట్టిన బీసీ గౌతమ్‌కు కోఫ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, సీపీఐ పార్టీ సీనియర్ నాయకుడు యు.శివప్రసాద్, సీపీఎం నాయకుడు కృష్ణనాయక్‌లు కలిసి కూకట్‌పల్లిలోని హిందూ ప్రాజెక్ట్ ఎల్ఐజీ గృహాలు, గచ్చిబౌలిలోని గృహాలు, హౌసింగ్ బోర్డుకు సంబంధించిన పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. శనివారం వీసీ ఆదేశాల మేరకు హౌసింగ్ బోర్డు కార్యదర్శి బి.రాజేశం కేపీహెచ్‌బీ కాలనీలోని హిందూ ప్రాజెక్ట్‌లోని ఎల్ఐజీ గృహాలను పరిశీలించారు. కేపీహెచ్‌కాలనీలో హిందూ ప్రాజెక్ట్‌కు 65ఎకరాలు కేటాయించడం జరిగిందని, ఒప్పందంలో భాగంగా 5 ఎకరాల స్థలంలో 460 ఎస్ఎఫ్‌టీ విస్తీర్ణంతో కూడిన 788 ఎల్ఐజీ ప్లాట్స్‌ను నిర్మించి హౌసింగ్ బోర్డుకు అప్పగించాల్సిన బాధ్యత హిందూ ప్రాజెక్ట్ సంస్థపై ఉందన్నారు. నిర్మాణ పనులు పూర్తి చేయించి పేద ప్రజలకు ఆ ఇండ్లను కేటాయించాలని సీపీఎం, సీపీఐ పార్టీల నాయకులు అధికారులను కోరారు. క్షేత్రస్థాయిలో పర్యటించిన బోర్డు అధికారులు మాట్లాడుతూ..కేపీహెచ్‌బీ కాలనీలో ఆగిపోయిన హిందూ ప్రాజెక్ట్ ఎల్ఐజీ ప్లాట్స్ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు వెస్టన్ డివిజన్ ఈఈ కిరణ్‌బాబు, నార్త్ డివిజన్ ఈఈ అంకమరావు, ఏఈ వినోద్, లక్ష్మీనారాయణ, సీపీఐ పార్టీ నాయకుడు శివప్రసాద్, సీపీఎం పార్టీ నాయకుడు కృష్ణనాయన్, పలువురు నాయకులు ఉన్నారు.

కేపీహెచ్‌బీకాలనీలో హిందూ ప్రాజెక్ట్ ఎల్ఐజీ గృహాలు పరిశీలిస్తున్న హౌసింగ్ బోర్డు కార్యదర్శి రాజేశం. అధికారులు తదితరులు

వేతనాలు పెంచాలి

మియాపూర్, జూలై 20: మహిళా సమాఖ్యలో పనిచేస్తున్న తమ వేతనాలను పెంచాలని సమాఖ్య ప్రతినిధులు ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. పొదుపు ఆవశ్యతపై మహిళల్లో అవగాహన పెంపుతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో తాము భాగస్వాములవుతున్నందున తమ వేతనాలను పెరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మహిళలు కోరారు. ఈ కార్యక్రమంలో గణిత, స్వరూప, బీబీ, దేవి, సరస్వతి, యోగీశ్వరి, లలితకుమారి, చంద్రకళ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

– ఆల్విన్‌కాలనీ డివిజన్ నవోదయ కాలనీలో రూ.20లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఏఈ శ్రావణితో కలిసి కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ శనివారం పరిశీలించారు. పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆయన కోరారు.

బోనాలు ఘనంగా జరుపుకోవాలి

జగద్గిరిగుట్ట, జూలై 20:బోనాలు ఘనంగా జరపాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సూచించారు. జగద్గిరిగుట్ట వెంకటేశ్వర ఆలయంలో శనివారం జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఆలయాల్లో బోనాల కోసం చెక్కులు కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణతో కలిసి పంపిణీ చేశారు. 106 ఆలయాలకు రూ.29.5లక్షలు కేటాయించినట్టు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వరాలయ చైర్మన్ వేణుయాదవ్, ఈవో క్రిష్ణమాచార్యులు, ఆలయాల ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్యకు కుట్టుమిషిన్లు అందజేత

మహిళలు స్వయం ఉపాధి దిశలో సాగడం అభినందనీయమని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ జేకే.శేఖర్‌యాదవ్ అన్నారు. జగద్గిరిగుట్టకు చెందిన స్లమ్ మహిళా సమాఖ్యకు శనివారం ఆయన మూడు కుట్టుమిషిన్లు ఉచితంగా అందించారు. పీవో హరిప్రియ, కిశోర్, అనురాధ, వరలక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు. *– జగద్గిరిగుట్ట, జూలై 20*

అలరించిన 'గురు వందన' నృత్య ప్రదర్శనలు

కొండాపూర్, జూలై 20 : వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో గురు పౌర్ణిమను పురస్కరించుకుని కందుల కూచిపూడి నాట్యాలయం గురువులు రవి కూచిపూడి 'గురు వందన' పేరిట ప్రత్యేక నృత్య ప్రదర్శనను నిర్వహించారు. ప్రదర్శనల్లో రవి కూచిపూడి శిష్య బృందం శ్లోకాలు, జతులు, మూషిక వాహన, పుష్పాంజలి, నమశ్శివాయ తేయ్, తిల్లాన అంశాలను ప్రదర్శించారు. అనంతరం నాట్య గురువులు ఉత్సాద్ బిస్మిల్లాహ్ ఖాన్, వేదాంతం సత్య నరసింహశాస్త్రీలు 200మంది కళాకారులతో కలిసి గురువందన నిర్వహించారు. కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్యఅతిథులుగా హాజరై కళాకారులను అభినందించారు.

వినియోగంలోకి గోపన్‌పల్లి ఫ్లైఓవర్

- ఆలస్యంగా ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- హాజరైన మంత్రులు కొమటిరెడ్డి, పొంగులేటి
- కాంగ్రెస్‌లో బయటపడ్డ వర్గపోరు
- వర్షంలో జనం పడిగాపులు

టెంట్లు సరిపోక వర్షంలో తడుస్తున్న జనం

శేరిలింగంపల్లి, జూలై 20:ఐటీ కారిడార్ సమీపంలోని గోపన్‌పల్లిలో రూ.28.5 కోట్లతో నిర్మించిన ఫ్లైఓవర్‌ను శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్, ఐటీకారిడార్ సమీపంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని వైఆకారంలో గోపన్‌పల్లి తండా జంక్షన్‌లో గౌలిదొడ్డి వైపు నుంచి తెల్లపూర్, నలగండ్ల ప్రాంతాలను కలుపుతూ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను శనివారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరర్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీలత, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

వర్షంలో జనం పడిగాపులు

గోపన్‌పల్లి ఫ్లైవర్ ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్న దృష్ట్యా శనివారం మధ్యాహ్నం ఉదయం 11 గంటలకే ప్రజలు సభాస్థలికి చేరుకున్నారు. సీఎం వస్తున్నారని శేరిలింగంపల్లి స్థానిక కాంగ్రెస్ నాయకులు పోటాపోటీన జనసమీకరణ చేపట్టారు. సీఎం ఆలస్యంగా రావడంతో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు వర్షంలో ప్రజలు పడిగాపులు కాశారు.

బయటపడ్డ కాంగ్రెస్ నాయకుల వర్గపోరు

గోపన్‌పల్లి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం అధికార పార్టీలో వర్గపోరు వేదికైంది. శేరిలింగంపల్లి కాంగ్రెస్ ముఖ్యనాయకుల మధ్య ఈ వర్గపోరు బహిరంగంగా బయటపడింది. ఓ వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సభాస్థలి వద్ద అసంతృప్తి వ్యకం చేశారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వీ.జగదీశ్వర్ గౌడ్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే గాంధీ ప్రసంగిస్తుండగా జై జగదీశ్ అంటూ ఆయన మద్దతుదారులు గట్టిగా కేకలు వేశారు. పోలీసులు జోక్యం చేసుకొని వారికి సర్దిచెప్పారు.

పౌర గ్రంథాలయాల్లో పోస్టులు భర్తీ చేయాలి

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రంథాలయ నిరుద్యోగ సంఘం అభ్యర్థులు

సుల్తానాబజార్, జూలై 20: పౌర గ్రంథాలయాల్లో లైబ్రేరియన్ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ తెలంగాణ గ్రంథాలయ నిరుద్యోగ సంఘం కోరింది. శనివారం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్‌ను స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో కలిసి వారు వినతి పత్రం అందజేశారు. నిరుద్యోగ అభ్యర్థులు మాట్లాడుతూ.. 35 ఏండ్లుగా పబ్లిక్ లైబ్రరీల్లో లైబ్రేరియన్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తున్న నేపథ్యంలో స్టేట్ సెంట్రల్ పబ్లిక్ లైబ్రరీ, సిటీ సెంట్రల్ పబ్లిక్ లైబ్రరీ,రీజినల్ పబ్లిక్ లైబ్రరీ,తాలుకా పబ్లిక్ లైబ్రరీ, మండల పబ్లిక్ లైబ్రరీ, విలేజ్ రిపబ్లిక్ లైబ్రరీల్లో ఖాళీగా ఉన్న గ్రేడ్–1, గ్రేడ్–2, గ్రేడ్– 3, గ్రేడ్– 4 పోస్టులను ప్రకటించాలని కోరినట్లు తెలిపారు. ఖాళీగా ఉన్న 1000 నుంచి 1500 కు పోస్టులు తగ్గకుండా భర్తీ చేయాలని కోరామన్నారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ.. ఈ వి షయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి జాబ్ క్యాలెండర్‌లో నోటిఫికేషన్ ఇచ్చేవిధం గా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జానయ్య, శంకర్, కట్టయ్య, సాయిలు, వైఎం గిరి, మాధవీలత,శ్రీనివాస్, చంద్రశేఖర్, ధన్‌రాజ్ ఉన్నారు.

ఖేలో హైదరాబాద్ అథ్లెటిక్స్ టోర్నీ

హైదరాబాద్, ఆట ప్రతినిధి: గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన 3వ చార్మినార్ చాలెంజ్ ఖేలో హైదరాబాద్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో యువ అథ్లెట్లు అదరగొట్టారు. శనివారం జరిగిన బాలుర అండర్–18 400మీటర్ల రేసులో రోచన్ 56.81 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచాడు. మిగతా విభాగాల్లో దేవిశ్రీ, ప్రశంస, వైష్ణవి, అక్షియ, కుశిక, ఆస్తిక్, రామ్ చరణ్, జోషువా, హృషికేశ్ విజేతలుగా నిలిచారు. హైదరాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు లక్ష్మిపతి, రాజేశ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి, ఖాజా మొయినుద్దీన్ విజేతలకు పతకాలు ప్రదానం చేశారు.

కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి

మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి

కుత్బుల్లాపూర్, జూలై 20: పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి సూచించారు. శనివారం పేట్ బషీరాబాద్‌లోని తన కార్యాలయంలో మేడ్చల్ జోన్ పరిధిలోని ఆయా పోలీస్‌స్టేషన్‌ల ఎస్‌హెచ్‌లు, ఎస్ఐలు, కోర్టు పోలీసులతో పాటు ఇతరులతో సమావేశమయ్యారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మేడ్చల్ జోన్ అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి, ఏసీపీలు రాములు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలు అభినందనీయం..



సుల్తాన్ ఉల్ ఉలూం కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు అడిషనల్ సొలిసిటర్ జనరల్ బి.నర్సింహశర్మ, తదితరులు

హైకోర్టు అడిషనల్ సొలిసిటర్ జనరల్ బి.నర్సింహశర్మ

బంజారాహిల్స్, జూలై 20: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బీఎన్ఎస్, బీఎన్ఎస్ఎస్, బీఎస్ఏ చట్టాలు బాగున్నాయని.. కొత్త చట్టాలు తీసుకురావడం అభినందనీయమని రాష్ట్ర హైకోర్టు అదనపు సొలిసిటర్ జనరల్ బి.నర్సింహశర్మ అన్నారు. శనివారం బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూం కాలేజీలో అన్‌లాకింగ్ 'కొత్త దిశలు –భారతదేశం యొక్క కొత్త క్రిమినల్ చట్టాలు' అనే అంశంపై నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలకు, పిల్లలకు ప్రస్తుతం కొత్త చట్టాలలో ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. జీరో ఎఫ్ఐఆర్‌తో పాటు ఈ–ఎఫ్ఐఆర్‌ను కూడా నమోదు చేసుకునే వెసులుబాటు ఈ చట్టాల్లో కల్పించినట్లు తెలిపారు. ఏండ్ల తరబడి కేసులు సాగకుండా ప్రతి కేసుకు ఒక నిర్దిష్ట సమయాన్ని కేటాయిస్తూ రూపొందించబడ్డాయని తెలిపారు. టెర్రరిస్ట్ కార్యకలాపాలు, ఉద్దేశపూర్వకంగా నేరాలు చేసేవారికి ఇందులో కఠిన శిక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ముఖ్యంగా హిట్ అండ్ రన్ కేసుల్లో ప్రస్తుతం సెక్షన్లలో బాధితులను ఆస్పత్రిలో చేర్చి పోలీసులకు సమాచారం ఇచ్చిన వారికి శిక్ష తగ్గుతుందని తెలిపారు. నిర్లక్ష్యంగా వెళ్లిపోయే వారికి కఠిన శిక్షలుంటాయన్నారు. టెక్నాలజీ సంబంధిత వీడియో, ఆడియో టెక్నికల్ ఎవిడెన్స్‌లకు గతంలో పోలిస్తే ప్రస్తుత చట్టాలలో మంచి ప్రాధాన్యతనిచ్చారని సొలిసిటర్ జనరల్ తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఓయూ లా కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ జీబీ రెడ్డి మాట్లాడుతూ.. కొత్త చట్టాలు పారదర్శకంగా.. సరళతరంగా ఉన్నాయని అన్నారు. ఆయా చట్టాలను సంక్షిప్తంగా వివరించారు. కార్యక్రమంలో ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కృష్ణమాచారి, లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వరి పాల్గొన్నారు.

అన్నమయ్యపురంలో ఘనంగా గురుపౌర్ణిమ

మాదాపూర్, జూలై 20: అన్నమాచార్య బావనా వాహినిలో ఘనంగా గురు పౌర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అన్నమయ్యపురం విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేస్తు సందర్శకులను విశేషంగా అలరించారు. పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో శనివారం గురు పౌర్ణిమ వేడుకలు నిర్వహించిన అనంతరం నృత్య కార్యక్రమాలను నిర్వహించారు. విష్ణు సహస్రనామం, లక్ష్మీఅష్టోత్తరం, అన్నమయ్య అష్టోత్తరం, గురుస్తుతితో ప్రారంభించారు. సందీప్, అన్నమాచార్య బావనా వాహిని శిష్య బృందం, అక్షయ, అశ్రిత, పూర్వజ్, నారాయణి, మారుతి విజయంలక్ష్మి, శశికళ, అంబిక, అభిరామ్, సువర్ణ, అర్చన, అనన్య సాన్వి, స్వాతి, సాయి రన్వితా రెడ్డి, సిరుత నవ్వులవాడే సిన్నెక్క వంటి సంకీర్తనలను ఆలపించారు. అనంతరం శ్రీభాస్కర్ డ్యాన్స్ అకాడమీ గురువు సాత్విక వారి శిష్య బృందం లక్ష్మీ ప్రణతి, శ్రీహితచ ధనిష్క, దశావతారం శబ్దం(ఆంధ్ర నాట్యం)అనే సంకీర్తనలకు ఆలపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారికి పూజలు చేసి తీర్థ